# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

మంగళవారం 27 ఫిబ్రవరి 2024


# అభివృద్ధి చేయడమే... నా లక్ష్యం..!

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తా.
- ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటా.



**మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

వివరాలు 2లో

# ప్రజాహిత యాత్రలో... బండి సంజయ్..!



ప్రజాహిత యాత్ర లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న
– బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

కోహెడ సూర్య మేజర్ న్యూస్ : ప్రజాహిత యాత్ర రెండో విడత పాదయాత్రలో భాగంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో ప్రజాహిత యాత్ర ప్రారంభం సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదు?.గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పేరుతో ప్రజలను మభ్యపెట్టడం తప్ప వాళ్ళు చేసిందేమిటి?.అయోధ్యలో రామ మందిరం కట్టడం తప్పా? జై శ్రీరాం అనడం తప్పా?.కాంగ్రెస్ నేతలు స్పష్టం చేయాలి.మోదీని ప్రధాని చేయకపోతే? రామ మందిరం బాబ్రీ మసీదుగా మారే ప్రమాదం ఉంది.

వివరాలు 2లో

# మెదక్ రైల్వేస్టేషన్ 'భారత్ స్టేషన్ '

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్ ధ్వని న్యూస్ ప్రతినిధి ; మెదక్ రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ కు ఎంపిక కావడం శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.స్థానిక మెదక్ పట్టణం లో ఉన్న రైల్వే స్టేషన్ లో అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ






చేతుల మీదుగా వర్చువల్ గా సోమవారం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

వివరాలు 2లో

# కెసిఆర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా

- రోడ్ల నిర్మాణం కోసం ఇప్పటికే కోటి 50 లక్షలు కేటాయించా
- మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణం లోని కెసిఆర్ కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు సోమవారం రామాయంపేట డబుల్ బెడ్ రూమ్ లో సీనియర్ జర్నలిస్ట్ డీజే శ్రీనివాస్ శర్మ గృహప్రవేశం విందుకు విచ్చేసిన ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. కెసిఆర్ కాలనీలో డబుల్ బెడ్ రూమ్ లో సమస్యలను తీరుస్తానన్నారు ప్రస్తుతం కాలనీలో త్రాగునీటి సమస్యను త్వరలో తీరుస్తానని కాలనీవాసులకు తెలిపాడు. కాలనీవాసులు తమ కాలనీకి రోడ్డు సౌకర్యం లేక గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే అన్నారు. ఈ విషయమై పట్టణంలోని ప్రభుత్వ దావకాన నుండి కేసీఆర్ కమాన్ వరకు కోటి రూపాయలతో రోడ్డు సౌకర్యం దాంతోపాటు కాలనీలో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు ఇప్పటికే నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని తనకు పార్టీలతో సంబంధం లేదని నేను మీ అందరికీ ఎమ్మెల్యే నేనని ఏ చిన్న సమస్య ఉన్న తన వద్దకు రావచ్చని వాసులకు తెలిపారు. అనంతరం కెసిఆర్ కాలనీవాసులు ఎమ్మెల్యే వినతి పత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు కట్ట ప్రభాకర్ బాలమని నరేష్ ఎల్లా గౌడ్ ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు చౌదరి సుప్రభాతారావు రమేష్ రెడ్డి చింతల స్వామి అల్లాడి వెంకటి శ్రీధర్ రెడ్డి భైరం కుమార్ విప్లవ కుమార్ సాగర్ దోమకొండ యాదగిరి మరియు కెసిఆర్ కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సూర్య



# అభివృద్ధి చేయడమే... నా లక్ష్యం..!

▶▶ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తా.

*మొదటిపేజీ తరువాయి...*

రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట మండలంలోని దామరచెరువు, గిరిజన తండా, కిషన్ తాండ, దంతేపల్లి తాండ, కాట్రియాల తాండ లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన నిధులతో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఏనాడు గ్రామాలను తాండాలను పట్టించుకోలేదని అన్నారు. ప్రజా ప్రతినిధులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండకుండా గ్రామాలకు రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందన్నారు. కాని తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ఈ సమస్య వచ్చిన తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికలు వచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, జెడ్పిటిసి జేరిపోతుల సంధ్య, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ఎం ఎస్ ఎస్ ఓ నిజాంపేట్ మండల నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మారుతి ఎనిశెట్టి అశోక్ గుప్తా చింతల స్వామి, అల్లాడి వెంకటి, శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు దేమె యాదగిరి, సుందర్ సింగ్, రవీందర్ రెడ్డి విష్ణువ్ కుమార్ భైరం కుమార్ కుమార్ సాగర్ దోమకొండ యాదగిరి తో పటు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# మెదక్ రైల్వేస్టేషన్ 'భారత్ స్టేషన్



*మొదటిపేజీ తరువాయి...*

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మెదక్ పట్టణం లో ఉన్న రైల్వే స్టేషన్ కు మౌలిక సదుపాయాల కొనం దాదాపు 16 కోట్లు కేటాయించారని,దీనితో మౌలిక సదుపాయాలు ఆధునీకరించడం వల్ల జిల్లా ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు.మెదక్ రైల్వే స్టేషన్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం వల్ల జిల్లా లో వ్యవసాయం,పారిశ్రామిక,ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు పెరుగుతాయన్నరు. మహిళలకు,విద్యార్థులకు, ఉద్యోగులకు, అలాగే సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారికి లబ్ది చేకూరుతుందన్నారు.వికసిత భారత్ కార్యక్రమంలో వివిధ పోటీలలో పాల్గొని ,గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రలు అందించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ,మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్ర పాల్, బి జే పీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రైల్వే సీనియర్ డి ఈ శ్రీ తేజ ,అధికారులు రహమాన్,రాజు,నర్సింహ రావు,వినయ్,మెదక్ స్టేషన్ సూపరిసీటెండేసీట్ రమేష్,స్టేషన్ మాస్టర్ పద్మ రావు,నవనీత్ ,సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాహిత యాత్రలో... బండి సంజయ్..!



*మొదటిపేజీ తరువాయి...*

మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్ లకు కండ కావరం ఎక్కువైంది.24 గంటలు నన్ను తిట్టడమే వాళ్లు పనిగా పెట్టుకున్నరు.ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేని దద్దమ్మలు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నేనేం చేశానో చెప్పడానికే యాత్ర చేస్తున్నా.కరీంనగర్ నుండి వరంగల్, కరీంనగర్ నుండి జగిత్యాల వరకు రోడ్డు విస్తరణకు నిధులు తెచ్చిందెవరు?.శాతవాహన వర్సిటీకి 12 బి, ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హోదా తెచ్చిందెవరు?.కాంగ్రెస్ పాలనలో, పొన్నం ఎంపీగా ఉన్నప్పుడు ఏం చేశారో ప్రజలకు సమాధానమివ్వాలి.పీఎం సడక్ యోజన కింద గూండారెడ్డిపల్లి నుండి ముత్తన్నపల్లి వరకు 3 కోట్ల 74 లక్షలతో బీటీ రోడ్డు వేసినం.గూండారెడ్డిపల్లి బస్వాపూర్ వరకు రోడ్డు కోసం 3 కోట్లకుపై నిధులిచ్చాం.గ్రామీణ సడక్ యోజన కింద 7 కోట్లకుపైగా నిధులిచ్చినం.ఎన్ఆర్ఈజీఎస్ కింద ఇటీవల నా పార్లమెంట్ పరిధిలో రూ.28 కోట్లు ఖర్చు చేసినం.సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం రూ.578 కోట్లు ఖర్చు చేసినం.హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ.698 కోట్ల 85 లక్షలు ఖర్చు చేసినం.196 కోట్ల 2 లక్షల రూపాయలు ఈ నియోజకవర్గంలో ఉపాధి హామీ నిధుల కింద ఖర్చు చేసినం.మొక్కల పెంపకానికి రూ.118 కోట్ల 1 లక్ష ఇచ్చాం.మరి ఆ మొక్కలన్నీ ఏవి? ఆ నిధులన్నీ ఖర్చు చేస్తే హుస్నాబాద్ అంతా చెట్లతో కళకళలాడాలి కదా.కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ.109 కోట్ల 36 లక్షల నిధులిచ్చినం.ఒక్క కోహెడ మండల కేంద్రానికి కేంద్రం ఖర్చు చేసిన నిధుల వివరాలను కూడా విడుదల చేస్తున్న.ప్రమాణ పూర్వకంగా చెబుతున్నా?.ఇవన్నీ సర్కారు లెక్కలే.నేను చెప్పిన లెక్కలన్నీ తప్పయితే నాపై కేసు పెట్టొచ్చు.మరి హుస్నాబాద్ నియోజకవర్గానికి మీరు చేసిందేమిటో ప్రజలకు చెప్పాలి.వంద రోజుల్లో మహిళలకు నెలనెలా రూ.2500లు ఇస్తానన్నారు? ఎందుకివ్వలేదు?.రైతు బంధు కింద ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీ ఏమైంది?.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదు.ప్రజల కోసం మేం కొట్లాడినం?.నన్ను రెండుసార్లు జైలుకు పంపారు.ప్రజల కోసం కొట్లాడితే? నాపై వంద కేసులు పెట్టినా లెక్క చేయలేదు.కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాదిరిగా ఇంట్లో కూర్చోలేదు.150 రోజులపాటు 1600 కి.మీల పాదయాత్ర చేసిన కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా



నిలిచిన.కేసీఆర్ ను గద్దెదించేదాకా పోరాడింది బీజేపీయే.కాంగ్రెస్ నేతలు ఏం చేశారని ఓట్లేశారు?.కేంద్రం రాష్ట్రానికి నిధులిస్తే ప్రజలకివ్వకుండా దారి మళ్లించారు నీచులు బీఆర్ఎస్ నేతలు.విమర్శలే ప్రాతిపదికన రాజకీయాలు చేస్తామనడం ప్రజాస్వామ్యం కానేకాదు.మోదీ ప్రధాని కావాలా? రాహుల్ ప్రధాని కావాలా? ప్రజలు ఆలోచించాలి అని అన్నారు.కోహెడలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బిజెపి ఇన్చార్జ్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మాజీ శాసన సభ్యురాలు బొడిగ శోభ, రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, దూది శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ కొండ బత్తిని సతీష్, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి పిల్లి నర్సయ్య,మ్యాకల రజినీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ మ్యాకల సురేందర్ రెడ్డి, గుగ్గిల శ్రీనివాస్, పేర్యాల సాగర్ రావు,యువ మోర్చా అధ్యక్షులు కంది సత్యనారాయణ రెడ్డి, బొమ్మగాని శివకుమార్, తీగలకుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి, జాలిగం సంపత్, మూల రాజిరెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోగా మున్సిపల్ అధికారులు ట్యాక్స్ వసూళ్ళు చేయకపోతే

కోదండ రామాలయ దుకాణ సముదాయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తా
- **2004 నుండి 2024** వరకు వసూళ్ళు చేయని మున్సిపల్ అధికారులు
- **15** లక్షల రూపాయల ట్యాక్స్ బకాయిపై మాజీ ఎమ్మెల్యే అస్త్రం
- జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అస్త్రగల్ల బాల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ పట్టణంలోని ప్రముఖ కోదండ రామాలయ దేవాలయం యొక్క దుకాణాల సముదాయం దాదాపు 23 దుకాణాలతో పాటు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కల్గి... నెలకు సుమారుగా లక్షల రూపాయల కిరాయిలు వసూళ్ళు చేస్తున్న ఆ ఆలయ కమిటీ నాయకులు 2004 నుండి 2024వరకు దుకాణాల ట్యాక్స్ ను మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టలేదని ఎం.ఆర్.పి.ఎస్. మాజీ యువసేన అధ్యక్షులు అస్త్రగల్ల బాల్ రాజ్ అధికారులను ప్రశ్నించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ అధికారి జయరాజ్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి జయరాజ్ స్పందిస్తూ ట్యాక్స్ ను తక్షణమే కట్టించేందుకు చర్యలు చేపట్టాలని అక్కడ ఉన్న మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దేవాలయం యొక్క ఆస్తులను బహిరంగపర్చాలిగత కొన్నేళ్ళుగా రామాలయ దేవాలయం కమిటీ చైర్మెన్ బండ నరేందర్ మరియు




ఆలయ కమటీ సభ్యులు అవినీతికి పాల్పడుతున్నారని మెదక్ పట్టణంలోని పలువురు మాట్లాడుకుంటున్నారు. ఆ దేవాలయంలో పూర్తిగా అవినీతి జరిగిందని, ఆ దేవాలయం యొక్క ఆస్థులను ప్రజా కురుక్షేత్రంలో బహిరంగంగా ప్రకటించాలని ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు డిమాండ్ చేశారు. ట్యాక్స్ వసూళ్ళు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్త.24 గంటల్లోగా మున్సిపల్ అధికారులు 2004 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు సుమారుగా 15 లక్షల రూపాయల ట్యాక్స్ ను వసూల్ళు చేయని పక్షంలో ఆ దేవాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపద్తామని ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు అస్త్రగల్ల బాల్ రాజ్ హెచ్చరించారు.

# తహశీల్దార్‌కు ఘన సన్మానం

జహీరాబాద్ మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని కోహీర్ మండలంకు నూతనంగా బదీలిపై వచ్చిన తహశీల్దార్ బాలశంకర్ ను సోమవారం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు జి. అశోక్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల సంఘం సభ్యులు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాలశంకర్ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు అశోక్, సెక్రెటరీ అనంతరామ్, నర్సింలు, ఆనందం,



ప్రతాప్, ఈశ్వరయ్య, మొగులయ్య, రాహుప్, డి. వీరన్న రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడమే నా లక్ష్యం.

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తా.
- ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటా.

**మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట మండలంలోని దామరచెరువు, గిరిజన తండా, కిషన్ తాండ, దంతేపల్లి తాండ, కాట్రియాల తాండ లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన నిధులతో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గతంలో ప్రభుత్వం ఏనాడు గ్రామాలను తాండాలను పట్టించుకోలేదని అన్నారు. ప్రజా ప్రతినిధులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండకుండా గ్రామాలకు రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందన్నారు. కాని తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ఈ సమస్య వచ్చిన తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికలు వచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, జెడ్పిటిసి జేరిపోతుల సంధ్య, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ఎం ఎస్ ఎస్ ఓ నిజాంపేట్ మండల నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మారుతి ఎనిశెట్టి అశోక్ గుప్తా చింతల స్వామి, అల్లాడి వెంకటి, శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు దేమె యాదగిరి, సుందర్ సింగ్, రవీందర్ రెడ్డి విప్లవ్ కుమార్ భైరం కుమార్ కుమార్ సాగర్ దోమకొండ యాదగిరి తో పటు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

మర్కుక్ మేజర్ న్యూస్: మృతుని కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన నీరుడు రాజు విద్యుత్ షాకుకు గురై మృతి చెందాడు విషయం తెలుసుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో త్వరలోనే మృతుడి కుటుంబానికి రెండు లక్షల బీమా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, అచ్చం గారి భాస్కర్, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, మాజీ ఎంపిటిసి గీతా రామ్ రెడ్డి, నాయకులు బాలరాజు, వార్డు సభ్యులు దేవి రామచంద్రం,



స్వరూప రామచంద్రం, ఐలేని యాదవ్, పవన్ సింగ్, పాండు సింగ్, జగన్నాథ్ సింగ్, రమేష్, కృష్ణ,

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన మండల ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల చట్టం ప్రకారం స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలని స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని ఎరువుల కొరత రాకుండా రైతులకు కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదేవిదంగా ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని రైతుల దగ్గర నుండి ఆధార్ వివరాలను తీసుకొని ఎప్పటికప్పుడు ఈ పివోస్ మిషన్ లో ఎరువుల నిల్వలను సరిచూసుకోవాలని. పురుగుమందుల వ్యాపారం చేసే డీలర్లందరూ తప్పనిసరిగా ఓఎల్ఎంఎస్ విధానంలో ఆన్లైన్ చేయించుకోవాలని ఆదేశించారు.



# ఎమ్మెల్యే రోహిత్ రాములు కలిసిన జర్నలిస్టులు

రామాయంపేట మేజర్ న్యూస్ :నిజాంపేట మండలానికి చెందిన జర్నలిస్టులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్రావును సోమవారం కలవడం జరిగిందన్నారు నిజాంపేట మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వినతిపత్రం అందజేశారు గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు



మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని ఈ ప్రభుత్వము రిపోర్టర్లకు తగిన న్యాయం చేయాలని అన్నారు .ఇందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు సానుకూలంగా స్పందించి వెంటనే ఇండ్ల స్థలాలను ఇప్పించే విధంగా కృషి చేస్తానన్నారు . ఈ కార్యక్రమంలో బండారి చంద్రయ్య, జీడి చంద్రకాంత్ గౌడ్, తో పాటు తదితరులు

# బకాయిలు చెల్లించి గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**లైన్మెన్ పంబాల శ్రీనివాస్**



రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని విద్యుత్ వినియోగదారులు ఈనెల 29 లోగా పెండింగ్ కరెంట్ బిల్లులు చెల్లించాలని లైన్మెన్ పంబాల శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా గృహ జ్యోతి పథకం అమలు ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో పాత బకాయి ఉన్న వినియోగదారులు ఇంటి కరెంట్ బిల్లులు ఈనెల 29 లోగా చెల్లించుకోవాలని సూచించారు గృహాలపై ఏమైనా కరెంట్ బకాయి బిల్లులు ఉంటే ఈ పథకానికి అనర్హులు అని ఆయన అన్నారు బిల్ క్లియర్ చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పరుశురాములు డాకి స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం అందజేసిన అధికారులు



మునిపల్లి : మండల పరిధిలోనిపెద్దలోడి గ్రామానికిచెందిన గుడిసెల లక్ష్మయ్య పుల్కల్? లోని తన కుటుంబ సభ్యుల వద్ద జరిగిన వివాహానికిఆదివారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు అదే రోజు లక్ష్మయ్య రేకులపెడ్డుతోపాటు అందులో ఉన్న సామాగ్రిమొత్తం అగ్నికి అహుతైంది. దీంతో జరిగిన విషయాన్ని గ్రామ స్పెషలాఫీసర్?, ఉప తహసీల్దార్? కృపానందం, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరిలదృష్టికి బాధితులు, గ్రామస్తులు తీసుకెళ్లగా వారికి తక్షణ సహాయం కింద ఒక్క నెలకు సరికి సరిపడే సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్?, కుమార్?, జగదీశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల హుండీ ఆదాయం 4906854 లక్షలు



పాపన్నపేట మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయ హుండీ ఆదాయం 4906854 వచ్చినట్లు ఆలయ చైర్మన్ బాలా గౌడ్, ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి వెల్లడించారు. సోమవారం గోకుల్ షెడ్ లో హుండీ లెక్కింపు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శివరాజ్ ,ఇన్స్పెక్టర్ రంగారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది, సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి ,లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ శర్మ, బ్రహ్మచారి పాలకవర్గ సభ్యులు మోహన్ రావు, బాగా రెడ్డి, యాద గౌడ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు .పాపన్నపేట ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు.

# పేదల ఇంట వెలుగులు నింపే హస్తం ప్రభుత్వ హామీల అమలు

## దుబ్బాక కాంగ్రెస్ బాధ్యులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి



చేగుంట మేజర్ న్యూస్ :- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలను, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదల ఇంట వెలుగును నింపే మరో రెండు పథకాలను మంగళవారం అమలు చేయబోతున్నామని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం చేగుంటలో అనారోగ్యంతో బాధపడుతున్న పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు అయిత చంద్రమౌళి ని కలిశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల ఉచిత బస్సు ప్రయాణం ,10 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేశామని, మరో రెండు హామీలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ పథకాలను జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభిస్తున్నారు అని తెలిపారు. ఈ పథకాల అమలు వల్ల పేద ప్రజలకు ఆర్థిక బాధలు తొలగిపోయి, వారి ఇండ్లలో హస్తం పార్టీ హామీల వెలుగులు నిండుతాయి అని పేర్కొన్నారు. నిరంతరం నిరుపేదల శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. అంచలంచలుగా ఆరు హామీలను ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని, మంగళవారంతో నాలుగు హామీలు నెరవేరతాయని ఆయన తెలిపారు.మరో రెండు హామీలను కాంగ్రెస్ పార్టీ త్వరలోనే నెరవేరుస్తుందని భరోసా ఇచ్చారు ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధులతో దుబ్బాక నియోజకవర్గంను అభివృద్ధి బాటలో నిలుపుతామని అన్నారు. అధిక నిధులను కేటాయించి మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి చేగుంట గురించి కన్న కలలను సాకారం చేస్తామన్నారు. చేగుంటలో క్రీడా స్టేడియాన్ని గ్రామానికి తలమానికంగా నిలిచేలా ఏర్పాటు చేసేందుకు అత్యధిక నిధులను కేటాయించామన్నారు. పనులు పూర్తి చేసేంతవరకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించేలా చూస్తామన్నారు. చేగుంటలో జిల్లా ,రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అనేక పథకాలను సాధించిన క్రీడాకారులు ఉండడం గ్రామానికి గర్వకారణమన్నారు. చేగుంటకు డిగ్రీ కళాశాల తెచ్చే బాధ్యత తనదేనన్నారు. పేదలకు ఉన్నత విద్య అందించాలన్న తన తండ్రి చెరుకు ముత్యం రెడ్డి ఆశయాన్ని, ఆదర్శాలను కొనసాగిస్తామన్నారు. చేగుంట మండలంలో తన తండ్రి మొదలుపెట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటన్నిటిని త్వరలోనే పూర్తి చేయిస్తానన్నారు. గత ప్రభుత్వం పదేళ్లుగా వాటిని పూర్తి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తూ, ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరేందర్ రెడ్డి, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, రాంపూర్ మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, కాంగ్రెస్ మండల నాయకులు సంద్రుగు శ్రీకాంత్, జూకంటి రాజా గౌడ్, కామ్ శెట్టి సతీష్, సిరిగోజి నర్సింలు, మాసాయిపేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో దరఖాస్తు ఆహ్వానం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా యందు జిల్లా షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతాపూర్ లో 2024-25 విద్యా సం॥ లో వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో (1) ప్రవేశం కొరకు ధరఖాస్తులు ఆహ్వానించనైనది, విద్యార్థిని, విద్యార్థులు తేది: 01-06-2017 నుండి 31-05-2018 లోపు జన్మించిన వారై ఉండవలెను. అసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తు ఫారం నింపి రెండు ఫోటోలతో పాటు సంభంధిత తహశీల్దార్ చే ధృవీకరించబడిన మీ- సేవ నుండి కులము, ఆదాయం, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ మరియు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రంతో పాటు తల్లిదండ్రుల యొక్క సం? ఆదాయం గ్రామ పరిధిలో రూ.1,50,000/- మరియు పట్టణ పరిధిలో రూ. 2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ ధృవీకరణ పత్రములు విధిగా జతపరచవలెను.ధరఖాస్తు ఫారములు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ మెదక్ జిల్లా కార్యాలయపు నుండి పని వేళలో ఉచితంగా పొందగలరు. ధరఖాస్తుల తేదీ:12-03-2024, నాడు సాయంత్రం 5 గంటలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయములో స్వీకరించవలెను.అదే విధంగా తేదీ: 15-03-2024, రోజున ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ మెదక్ గారి అధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మరియు ఎంపిక కమిటీ అధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును. కావున ఈ అవకాశమును విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగము చేసుకోగలరని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నిజాంపేటలో జాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని గడిమి చెరువులో సోమవారం గ్రామ ఎంపీటీసీ లహరి కిష్టా రెడ్డి,ఆధ్వర్యంలోజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూడిక తీసే పనులను కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజుల పని దినాలలో భాగంగా గ్రూపుల వారిగా ఉపాధి హామీ పనులు ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు,ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్,కూలీలుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 16 వరకు జరగనున్నాయి. ఇందుకు గాను జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జనరల్ విభాగం లో 13 ,172 విద్యార్థులు, ఒకేషనల్ విభాగం లో 656 విద్యార్థులు పరీక్షలు హాజరు కానున్నారు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లోని హై పవర్ కమిటీ తో పాటు జిల్లా పరీక్షల కమిటీ ఈ పరీక్షలను పర్యవేక్షించడం జరుగుతుంది. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అన్ని పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలను ఏర్పాటు చేసాము.ప్రతి రోజు ఉదయం 9 నుండి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ సారి కూడా నిమిషం నిబంధన అమలు లో ఉంటుందని, విద్యార్థులందరూ 8 గంటల వరకు పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. పరీక్షలను పర్యవేక్షించడానికి జిల్లా పర్యవేక్షణ కమిటీ తో పాటు, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం , నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులందరూ తమ హాల్ టికెట్స్ నెట్ సెంటర్ నుండి కూడా పొందవచ్చని జిల్లా విద్యాధికారి తెలిపారు. పరీక్షలలో విద్యార్థులు ఎవరికీ కూడా ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు, మొబైల్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని తెలిపారు.పరీక్షలకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం హెల్ప్ లైన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9603615652 /76710333232 సంప్రదించాలని తెలిపారు.ఇంటర్ పరీక్షలలో ఒత్తిడిని ఎదుర్కోవడానికి టెలి మానస్ కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 14416 / 180091441655 కి కాల్ చేసి మానసిక నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చని పేర్కొన్నారు.

# ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు ఎంపీపీ శ్రీనివాస్




చేగుంట మేజర్ న్యూస్:- చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని చేగుంట ఎంపీపీ వాసుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని, గ్రామాల ప్రజలందరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చేగుంటను ఆరోగ్య మండలంగా మార్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో పోలియోబూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 20 పోలియో బూతులు, రెండు ట్రాన్సిట్ లను, ఒక మొబైల్ బూతు ను ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలలోని కంపెనీలు, ఇటుక బట్టీలు ,కోళ్లఫారాల వంటి 13 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, అక్కడ ఉన్న ప్రతి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఇతర గ్రామాలకు వెళ్లేవారు తమకు అనుకూలమైన చోట పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాలిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి పాల్గొన్నారు.



# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

## రాజగోపాల్ పేట పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ నాయక్



మేజర్ న్యూస్,నంగునూర్:- పోలియో నివారణ కోసం ఈ నెల మూడు నుంచి చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. సోమవారం నంగునూరులో పల్స్ పోలియో పై ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మండలంలో ఐదు సంవత్సరాల లోపు 3256 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించేందుకు నాలుగు రూట్లుగా విభజించి 31 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అన్ని నివాస ప్రాంతాల్లోని పిల్లలకు పోలియో చుక్కలు అందేలా 150 సిబ్బంది, వాలంటీర్లను నియమించినట్టు తెలిపారు. మూడు రోజులపాటుపల్స్ పోలియో కార్యక్రమం ఉంటుంద ని చెప్పారు.. మొదటి రోజు పోలియో కేంద్రాల వద్దనే చిన్నారులు అందరికి చుక్కలు అందేలా చూడాలన్నారు.ఇద్దరు వైద్య అధికారులు,నలుగురు సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.మాజీ ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికారులు కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ ,ఆశ వర్కర్ల కు పల్స్ పోలియో పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్, ఎంఈఓ దేశి రెడ్డి ,తహసిల్దార్, వైద్యాధికారులు డాక్టర్ అంజలి రెడ్డి ,ఎంఎల్ హెచ్ పి శివకేశవరెడ్డి,సూపర్ వైజర్ స్వామి తదిత రులు పాల్గొన్నారు

## గచ్చిబౌలి రాడిసన్ హెూటల్‌లో డ్రగ్స్ కలకలం

### మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద,మరో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్లో డ్రగ్స్ కలకలం రేగింది. ఆదివారం రాత్ర రాడిసన్ బ్లూ హోటల్లో డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ పోలీసులతో దాడి చేశామని, అప్పటికే హోటల్ నుంచి నిందితులు పరారయ్యారని అన్నారు. గచ్చిబౌలి రాడిసన్ బ్లూ హోటల్లో మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన కేసు వివరాలను ఆయన వెల్లడించారు. అయితే కొంత సమాచారంతో రాడిసన్, మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద ఇంటికి పోలీసులు వెళ్లారని, ఇంటికి వెళ్లిన సమయంలో పోలీసుల విచారణకు సహకరించకుండా ఆయన కొంత ఇబ్బంది పెట్టారని, మంజీర గ్రూప్స్ డైరెక్టర్ వివేకానందను అదుపులోకి తీసుకొని డ్రగ్స్ టెస్ట్ చేసినట్లు తెలిపారు.ఈ టెస్ట్లో వివేకానందతో పాటు అతని స్నేహితులు నిర్భయ్, కేదార్కు పాజిటివ్ వచ్చిందన్నారు. వివేకానందకు యూరిన్ టెస్ట్ చేయించామని, కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చిందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. రాడిసన్ హోటల్ జరిగిన డ్రగ్స్ పార్టీలో 10 మంది పాల్గొన్నట్లు గుర్తించామని, రాడిసన్ హోటల్లో గతంలో కూడా ఇలాంటి డ్రగ్స్ పార్టీలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించామని, వివేకానంద, నిర్భయ్, కేదార్ పై 121 బీ, 27 ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని, డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా మేము అటాచ్ చేస్తున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు.డ్రగ్స్ సరఫరాదారులు, వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అందులో ఎంతటి వారి ప్రమేయం ఉన్న ఉపేక్షించబోమని సీపీ అవినాష్ మహంతి హెచ్చరించారు.

## శ్రీ స్ అకాడమీలో ఘనంగా విద్యార్థుల ఫేర్వెల్ వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని శ్రీస్ అకాడమీలో ఫేర్వెల్ వేడుకలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అకాడమీ ఫౌండర్ మరియు డైరెక్టర్ తుమ్మపాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా నారాయణ కాలేజ్ ప్రిన్సిపల్ స్వర్ణలత, కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందజేశారు. విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్రధానమైనదని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్లో అడుగుపెడుతున్న విద్యార్థులు ,శ్రద్ధగా చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. బీటెక్, మెడిసిన్ ,ఈసెట్ వంటి విభాగాలలో రాణించాలి అంటే ఇంటర్మీడియట్ ప్రధానమైనదని వివరించారు. చదువుతున్న సమయంలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా చేరుకునేందుకు శ్రద్ధగా మసులుకోవాలని చెప్పారు. జీవితాంతం తమకు చదువులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... తన అకాడమీలో ఎల్కేజీ నుంచి బీటెక్ వరకు క్లాసులు నిర్వహిస్తున్నానని తెలిపారు. 2009లో స్థాపించిన తమ అకాడమీ ఎన్నో మెట్లు ఎక్కుతూ ఈరోజు ఒక బ్రాండ్ ను క్రియేట్ చేసుకున్నదని గర్వంగా తెలిపారు. తమ అకాడమీలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థాయిలలో ఉన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మసులుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం అసాధ్యమేమీ కాదని తెలిపారు. ఈ సందర్భంగా తమ అకాడమీలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు 8 ,9 తరగతి విద్యార్థుల చేతుల మీదుగా మెమొంటోలను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు కార్యక్రమాన్ని హోరెత్తించాయి. చివరగా అకాడమీ వారు ఏర్పాటు చేసిన డిన్నర్ తో విద్యార్థులు ఒకరినొకరు వీడ్కోలు చెబుతూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కాసూరి భాయ్, భవాని, రాధా, శేఖర్ ,మాణిక్య, ఉదయ్ కిరణ్ ,సాయి, శ్రీనివాస్, తేజస్విని ,అఖిల, అంకిత, అశ్విని, తుమ్మపాల భాగ్యశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధునీకరణకు రహేజా గ్రూప్ తోడ్పాటు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రహేజా గ్రూప్ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 42 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టిన శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో అదనపు కొత్త భవనాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి సోమవారం ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరించి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనిచేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కృషి చేస్తున్నారని వారి సహకారంతో సిఎస్ఆర్ ఫండ్స్ కింద మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కలిపించాలని,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నాం అని ,దానిలో భాగంగా ఈ రోజు అన్ని హంగుల తో ,సకల సౌకర్యాలతో నిర్మించిన కొత్త భవనం ఈ రోజు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నాం అని, అతి తక్కువ సమయంలో భవనం నిర్మించి నేడు ప్రజలకు అందుబాటులో కి తీసుకురావడం చాలా అభినందనియం అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.. అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ వర్క్స్, శానిటరీ ఆరెంజ్మెంట్స్, త్రాగు నీరు, ఎలక్ట్రిసిటీ మొదలగు మౌలిక సదుపాయాలఏర్పాటు చేస్తామని,ప్రజలకు అన్ని రకాల వసతులు కలిపిస్తామని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్ ,విరేశం గౌడ్,రాజేశ్వరమ్మ, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు ,జనార్దన్ రెడ్డి, పద్మారావు, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రాంచందర్, శ్రీనివాస్ యాదవ్, కేఎన్ రాములు, గోపాల్ యాదవ్, రమేష్, బసవయ్య, కోదండరాం, వెంకట్ రెడ్డి, సత్తర్, నయీమ్, రహీం, అహ్మద్, పున్నారావు, నరసింహ, జమ్మయ్య, మహేష్ చారీ, విజయానంద్, వహీద్, వెంకటేశ్వర్లు, మహేందర్ సింగ్, సుమన్, సత్యనారాయణ సింగ్, విజయ్ కుమార్, నటరాజ్, సురేష్, కుటుంబ రావు, రాజు, దస్తగిర్, శ్రీనివాస్, ఉపేందర్, పెంటయ్య, విజయ్, మహిళా నాయకురాళ్లు ముంతాజ్ బేగం, భాగ్యలక్ష్మి, జయ, సుజాత, శశికళ, దివ్య, నిరూప, సబియా, గౌసియా, కుమారి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంలో ఘనంగా ముగిసిన సేవాలాల్ మహారాజ్ క్రికెట్ పోటీలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు.
- విజేతలకు బహుమతి అందజేసిన మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎల్బీ స్టేడియంలో సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గత మూడు రోజులుగా జరుగుతున్న సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ 2024 పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. మాజీ ఎమ్మెల్సీ, టి ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి ఉపాధ్యక్షులు సభావత్ రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ ఉమ్మడి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావు పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఇబ్రహీంపట్నం కే ఎస్ ఎం మ్, శంషాబాద్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోటీలలో ఇబ్రహీంపట్నం విజేతగా నిలిచి లక్ష యాభై వేల రూపాయల ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ పోటీలలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా దినేష్ రాథోడ్, బెస్ట్ బ్యాట్స్మన్ గా లోకి నాథ్ నిలిచారు. రన్నర్ టీం కి రూ.50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ... గిరిజన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి జిల్లాలో 15 ఎకరాలలో ఆట స్థలాలు నిర్మించాలని తెలిపారు. క్రీడారంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ క్రీడలను ప్రతి సంవత్సరం రాములు నాయక్ నిర్వహించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో బంజారాలను గిరిజనులుగా గుర్తించి వారి భవిష్యత్తుకు అండగా నిలిచింది మాజీ ప్రధాని ఇందిరాగాంధీని గుర్తు చేశారు. ప్రజలతో కలిసి పాలన చేయాలి తప్ప ముళ్ళకంచెలతో ప్రజలకు దూరంగా ఉంటే ఎవరికైనా పరాజయం తప్పదని హెచ్చరించారు. గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అది నిరూపితమైందని, ప్రజలకు దూరంగా పాలిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం వివిధ రంగాలలో ప్రముఖులుగా నిలిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా నగదును అందజేశారు. పలువురికి మెడల్స్, మెమొంటోలు, షీల్డు ,అతిథుల చేతుల మీదుగా అందించారు. క్రీడ నిర్వాహకులు తమకు సహకరించిన తోటి మిత్రులను ఈ సందర్భంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ గౌడ్, భరత్ చంద్రారెడ్డి, కేతావత్ బాబు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అయ్యప్ప, రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆనంద్ రెడ్డి జన్మదిన వేడుకలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆనంద్ రెడ్డి సోమవారం తన పుట్టిన రోజు వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో పాటు సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆనంద్ రెడ్డిని కోలన్ గోపాల్ రెడ్డి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, రిపోర్టర్ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పొట్లపల్లి మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించిన

## – రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ సూర్య మేజర్ న్యూస్:పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కి పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికిన అర్చకులు.అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.మహా శివరాత్రి సందర్భంగా పొట్లపల్లి స్వయం భూ రాజరాజశ్వర స్వామి ఉత్సవాల నిర్వహణ పై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అటు ప్రభుత్వం పరంగా అందించే సహకారంతో పాటు శివుని భక్తులు దేవాలయ అభివృద్ధికి భాగస్వామ్యం కావాలి అన్నారు.దేవాలయ విశిష్టతను నలదిక్కుల చాటే విధంగా జరుగుతున్న కార్యక్రమాల్లో అందరు భాగస్వామ్యం కావాలి అన్నారు.శివరాత్రి జాతర అయిపోయిన తర్వాత గుడి అభివృద్ధి పనులు ప్రారంభించాలి అన్నారు.నేను పార్లమెంట్ సభ్యుడిగా వచ్చినప్పుడు ఇక్కడ శివరాత్రి ఒక ఉత్సవంల జరగాలని అప్పుడు ఆర్డీవో స్థాయిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించాం అన్నారు.దేవాలయాల అభివృద్ధిపై చిత్తశుద్ధితో మేము పనిచేశాం అన్నారు.పరివేద రోడ్డు, నవాబ్ పేట రోడ్డు, హుస్నాబాద్ డబుల్ రోడ్డు ,ఈజీఎస్ రోడ్డు వీటికి సంబంధించి ప్రతి పాదనలు జరిగాయిఅన్నారు.గుడి నుంచి హుస్నాబాద్ కి డబుల్ రోడ్డు పూర్తి చేసుకుని భక్తులు రాకపోకలు ఇబ్బందులు లేకుండా చేసే విధంగా ప్రయత్నం జరుగుతుందిఅన్నారు.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా దర్శనం జరగాలంటే విభిన్న దారులలో భక్తులు వస్తారు.గతంలో పొట్లపల్లి శివరాత్రి జాతర ఏ విధంగా జరుగుతుండెనో ఈసారి అంతకన్నా ఎక్కువ జరగాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారు.భక్తుడిగా ఇక్కడ శాసన సభ్యుడిగా ఎన్నికై పొట్లపల్లి శివుని ఆశీర్వాదంతో మంత్రిగా ఎన్నికైన తర్వాత ఇంకా ఎక్కువగా జరగాలని నా ఆకాంక్ష.శివరాత్రి ఎనిమిదో తేదీ వరకు ప్రతిరోజు అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకోవాలి.మండలంలోని పంచాయతీరాజ్ పరిశుద్ధ కార్మికులు, వాలంటీర్లు పరిశుభ్రత ,సేఫ్టీ ప్రాధాన్యత తీసుకోవాలని కోరుతున్న అన్నారు.శివుని అభిషేకానికి ఉపయోగపడే ద్రవ్యాలు, రసాయాలు, రసాలు, పూలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న,ఎంపీపీ అనిత, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత,అధికారులు, అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలు తనిఖీ



బెజ్జంకి, సూర్యన్యూస్: రైతులకు నాణ్యమైన సరుకులు విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి కొరపాటి శివప్రసాద్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని రేగులపల్లి,గుండారం,బెజ్జంకి గ్రామాల్లోని ఎరువులు,క్రిమిసంహారక మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.సరుకుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. అనంతరం సరుకుల వివరాలను పరిశీలించారు. రికార్డుల్లో జతపరచని పలు సరుకుల ఉత్పత్తులను సీజ్ చేశారు.రైతులు మోగి పురుగు, అగ్గి తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.మండల వ్యవసాయాధికారి సంతోష్,ఏఈఓ సాయిశంకర్,సిబ్బంది పాల్గొన్నారు.

## బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో మెగా కంటి ఉచిత వైద్య శిబిరానికి అపురూపమైన స్పందన హాజరైన హద్నూర్ ఎస్సై రామానాయుడు



రాయికోడ్, సూర్య మేజర్ బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం నాల్కల్ మండలంలోని రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులిలోంక బెతేస్ద ప్రార్థన మందిరంలో ఈ యొక్క శిబిరం నిర్వహించడం జరిగింది అదివారం నాడు నిర్వహించిన మెగా కంటి ఉచిత వైద్య శిబిరానికి అపురూపమైన స్పందన లభించింది ఈ యొక్క కార్యక్రమానికి హద్నూర్ ఎస్సై రామానాయుడు మరియు రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య హాజరు అయినారు నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై రామానాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం సంతోష విషయమని డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ గారికి అభినందించారు కంటి ఉచిత శిబిరానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు అంతకుముందు 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్ష రాసే విద్యార్థులకు రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని రాసి ఉన్నంత స్థాయిలో ఉండాలని వారికి ఆశీర్వదించారు మరియు రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ వారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ సైబీన్ నలిన్స్ ఎమ్మార్ ఫిలామోన్ రాజ్ మరియు వైద్య సిబ్బంది బెతెస్ద ఫ్యామిలీ తదితరులు పాల్గొన్నారు.

# దళిత కౌన్సిలర్ కక్ష సాధింపులు సరైనవి కావు

● ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ ● ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ :. తూప్రాన్ మున్సిపాలిటీలోని కొందరిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నట్లు కేసులతో మున్సిపల్ కౌన్సిలర్ల ను బెదిరించడం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం ప్రకటించిన తర్వాత తూప్రాన్ లో జరుగుతున్న పరిణామాలను పరిశీలించేందుకు సోమవారం వారు తూప్రాన్ కు వచ్చి చైర్మెన్ అనుకూల కౌన్సిలర్లు,వారి అనుచరులతో కలిసి సమావేశం నిర్వహించారు.అనంతరం 2వార్డు దళిత కౌన్సిలర్ మామిడి వెంకటేశం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ కొడుకును కాంగ్రెస్,బీజేపీ నాయకులు కలిసి బెదిరిస్తున్నారని అతని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు. ఏమి జరిగినా అండగా ఉంటామని, అధైర్యపడొద్దని వారికి ధైర్యం చెప్పారు.అక్కడి నుంచి రావెల్లి శివారులో ఉన్న 8వ వార్డు కౌన్సిలర్ లావణ్య దుర్గారెడ్డి కి చెందిన కూల్చిన ఇటుక బట్టలను పరిశీలించారు. 8వార్డు కౌన్సిలర్ లావణ్య దుర్గ రెడ్డి ఇటుక బట్టిని ధ్వంసం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఇలాంటి దాడులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ జడ్పీటీసీ పంగ మల్లేష్ ,మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్ :ఖీఖి పార్టీ నాయకులు ఉన్నారు.

# 317 జీవోపై సబ్ కమిటీ వేయడం హర్షణీయం



బెజ్జంకి,సూర్యన్యూస్: 317 జీవోపై మంత్రులు దామోదర రాజనర్సింహ , దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ తో ప్రభుత్వం సబ్ కమిటీ వేయడం హర్షనీయమని ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సీపీఎస్ రద్దు కోసం ప్రభుత్వం వెంటనే కార్యాచరణ చేపట్టి లోక్ సభ ఎన్నికల్లోపే ఉద్యోగ,ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన 317 జీవోపై అధ్యయనం చేసి ఉపాధ్యాయులను ఆదుకోవాలని కోరారు.317 జీవోతో సిపిఎస్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని,ఉమ్మడి జిల్లాను ప్రాతిపదికన బదిలీల అవకాశం కల్పించాలని.కమిటీతో అలాంటి వారికి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సబ్ కమిటీ రిపోర్ట్ కోసం రాష్ట్రంలోని ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలసలహాలు సూచనలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ.ఉద్యోగులకు రావలసిన అలవెన్స్ లను వెంటనే ప్రకటించాలని.ఎస్టియూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# సూర్య కథనానికి స్పందన



కంగ్టి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కంగ్టి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆసుపత్రి) పై సూర్య దిన పత్రికలో వచ్చిన కథనానికి డిప్యూటీ డిఎంహెచ్ లో ఇ. సంతోష్ కంగ్టి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేయడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్య బాగోగులపై డాక్టర్ నాగలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎప్పటికప్పుడు వైద్యం అందించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎప్పటికప్పుడు వైద్యం అందుబాటులో ఉండాలని ఆసుపత్రి సిబ్బందిని కోరారు. అంతకుముందు ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులపై ప్రేమాభిమానంతో వైద్యం అందించాలని, ఎల్లవేళల సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.